# కొత్త అనుభవం

**కథ**

**ఆదివారం వచ్చిందంటే చాలామంది ఒళ్లెరుగకుండా నిద్ర పోయి వారం రోజుల అలసటను తీర్చేసుకోవాలని ఉబలాటపడతారు. కానీ నేను మాత్రం తెల్లకాగితాలు ముందేసుకుని నా రచనాదాహాన్ని తీర్చుకోవాలని కోరుకుంటాను.**

ఆరోజు కూడా పదిన్నర ప్రాంతంలో బెడ్‌రూమ్‌లో మంచంపై జారగిలబడి కూర్చుని..ఎన్నాళ్ల నుండో మదిలో నానుతున్న కథ ఏదో రాసుకుంటున్నాను. శ్రీమతి తమ్ముడింటికి పిల్లాణ్ని తీసుకుని వెళ్లింది.

కథ ప్రేమకీ, విచక్షణకీ ఉన్న సంబంధం గురించి కాబట్టి పూర్తిగా ఏకాగ్రతతో రాసుకుంటూ వెళ్తున్నాను.

చిన్నగా తలుపుమీద 'టక్ టక్'మని కొట్టిన చప్పుడు.

ప్యాడ్ బెడ్‌పై పెట్టి వెళ్లి తలుపు తీశాను.

ఆశ్చర్యం, కలవరం..

ఎదురుగా ఆ అమ్మాయి..సందు చివర కిరాణా షాపు పై పోర్షను బాల్కనీలో కనిపించే అమ్మాయి.

షాపునకు వెళ్లినప్పుడు, ఆ దారిలో వస్తున్నప్పుడు అప్రయత్నంగా అటువైపు పోతుంది నా దృష్టి. కారణం ఆ అమ్మాయిలో ఏదో తెలియని ఆకర్షణ. అలాంటి అమ్మాయిని చిన్నప్పుడు ఎక్కడో చూసినట్టు గుర్తు. కానీ ఎంత శోధించినా...ఎవరైందీ తట్టదు.

''రండి'' అన్నాను. ఎందుకలా అన్నాను? ''ఏం కావాలండీ?'' అని అడగాలి కదా! ఏమో..ఆ అమ్మాయి రావడం ఇష్టం కాబోలు.

లేత ఆకుపచ్చ చీర, అదే రంగు జాకెట్టు వేసుకుంది. మెడలో ముత్యాల హారం, చేతికి బంగారు ఉంగరం, కాళ్లకి పట్టాగొలుసులు చక్కగా సంప్రదాయబద్ధంగా దువ్వుకుని వేసుకున్న జడ, ఆ జడలో కనకాంబరాలు.

అబ్బ!...ఆడవాళ్లంటే ఇలా వుండాలి..హుందాగా, అందంగా, గౌరవం కలిగించేలా..అని మనసులోనే అభినందించాను.

''నా పేరు సింధు. మా ఇల్లు మీకు తెలుసనుకుంటాను. ఊరికే మిమ్మల్ని కలిసి వెళదామని వచ్చాను'' నవ్వుతూ చెప్పింది.

''ఓ..దానికేం! కూర్చోండి'' అంటూ హాల్లో వున్న సోఫాని చూపించాను.

''ఒక్క నిముషం'' అంటూ నా లోనికి వెళ్లి బనియన్‌పై షర్టు వేసుకుని వచ్చాను.

''ఇంట్లో మా ఆవిడ లేదు. వాళ్ల తమ్ముడింటికెళ్లింది''

''కాఫీ తాగే వచ్చాను'' అంది సింధు.

''అయ్యయ్యో. నాకు కంపెనీ ఎవరిస్తారిప్పుడు?'' అన్నాను చిన్నగా నవ్వుతూ.

''ఫరవాలేదు. సగం కప్పు కాఫీతో కూడా కంపెనీ ఇవ్వొచ్చు'' అంది.

''అయితే వన్‌బై టూ కాఫీ తాగేద్దాం. ఏమంటారు?''

''ఓకే''

లోపల నుంచి కొన్ని వారపత్రికలు తెచ్చి ఆమె ముందున్న టీపాయ్ మీద పెట్టి లోనికి వెళ్లాను. కిచెన్లో నాలుగు నిముషాలు శ్రమించి ట్రేలో కాఫీ కప్పుల్ని పెట్టుకుని వచ్చాను. ఇద్దరం కాఫీలు సేవిస్తుండగా ఆమె చెప్పింది.

''మీరు రచయితని గాయత్రి చెప్పింది''

''గాయత్రి అంటే..ఆ కిరాణాషాపు అమ్మాయి కదూ!''

''అవును. నాకు మీతో పరిచయం చేసుకోవాలనిపించింది''

''మీకు సాహిత్యమంటే ఆసక్తివుందా?''

''ఓ..చాలా. ఎప్పుడూ బుక్స్ చదువుతూ వుంటాను''

''ఎవరెవరి రచనలు చదివారు?''

''చాలామందివే చదివాను.''

''అందులో ఎవరి రచనలు మీకు బాగా నచ్చాయి?''

''ఏమిటో..రాసిన వాళ్ల పేర్లు అంతగా గుర్తుపెట్టుకోవాలనిపించదు. కథ బావుందా లేదా అనేదే నాకు కావలసింది. ఒక్కోసారి ఎవరో రాసిన కథ ఎంతో బావుంటుంది''

''నా రచనలేమైనా చదివారా?''

''ఏదీ? మీరు రచయిత అని తెలిసింది మొన్ననే కదా?''

''అయితే కొన్ని బుక్స్ ఇస్తాను. చదివి మీ అభిప్రాయం చెప్పండి''

''అలాగే కానీ..ఇప్పుడు అంత టైం లేదండీ. స్టడీస్ వర్క్ చాలావుంది. హాలిడేస్‌లో అయితే తీరిగ్గా చదువుతాను''

నిరాశపడిపోయాను. నాబోటి రచయితలెవరైనా తమ రచనల్ని ఇతరులు చదివి అభినందించాలని ఆశపడతారు. కానీ ఈ అమ్మాయికి టైం లేదంటోంది. పోనీలే ఏం చేస్తాం!

''ఇంకా ఏమిటి విశేషాలు చెప్పండి. మీ ఫ్యామిలీ విషయాలు, మీ అభిరుచులు వగైరా..'' అడిగాను.

''అబ్బే..అంత ప్రత్యేకమైన సంగతులేవీ లేవండి. మా నాన్నగారు ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ అసిస్టెంట్. అమ్మ హౌస్ వైఫ్. అన్నయ్య ఎమ్మెస్సీ చేస్తున్నాడు. ఇంక అభిరుచులంటే..ఫ్రెండ్స్‌తో కబుర్లు, సినిమాలు, అల్లరి చేయడం..దట్సాల్'' అంది.

''బాగుంది'' అన్నాను.

''అయితే మీరు మ్యారీడా? ఇంకా ఏ కాలేజీ స్టూడెంటో అనుకున్నానో'' అంది సింధు.

నేను ఆమె ప్రశంసకు ఉబ్బితబ్బిబ్బైపోయాను.

ముప్ఫయ్ రెండేళ్ల వయసులో...తనకి కాలేజీ స్టూడెంట్లా కనిపిస్తున్నానా? అంటే మన అందం తగ్గలేదన్నమాట. అనుకున్నాను.

''మీరు రోజూ ఎక్సర్‌సైజులు చేస్తుంటారా?'' అంది.

ఇది మరో అభినందన. ఈ పిల్ల మాటలు నాకెంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయి.

''అబ్బే ఎక్సర్‌సైజా పాడా! అసలు నా గురించి నేను పట్టించుకోను. ఆఫీసుకు వెళ్లడం, రావడం, పడుకోవడం..వేరే పనే లేదు'' అన్నాను.

''భలేవారే. మీ అందంలోని రహస్యం చెప్పడం మీకిష్టం లేనట్టుంది. సరేగానీ..ఇలా బోల్డుగా మాట్లాడుతున్నందుకు నా గురించి ఏమనుకుంటున్నారు? అసహ్యంగా లేదు కదా?'' అంది.

''అబ్బే! ఈరోజుల్లో ఇదంతా మామూలే. మనసులో వున్న విషయాన్ని సూటిగా చెప్పడం ఇప్పుడు ఫ్యాషన్. అదే మంచిది కూడా'' అన్నాను.

''అలాగైతే నా గురించి మీ అభిప్రాయం?''

''అంటే?''

''అదే నా అప్పియరెన్స్ గురించి''

''ఎంతో అందంగా వున్నారు''.

నవ్వేసింది.

''నవ్వితే మరింత అందంగా వున్నారు''

''థాంక్స్ ఫర్ ది కాంప్లిమెంట్. కానీ అందందేముందండీ! ప్రతిభ వుండాలి మనిషిలో. మీరు రచయిత. అదెంతో గొప్ప విషయం''.

''రచయితను అయినంత మాత్రాన నాకు మాత్రం అదో గొప్ప విషయం అనిపించదండీ. ఏదో సరదాగా రాస్తుంటాను'' అన్నాను.

''ఒక చిన్న సందేహం సార్. మీరు రచనలు ఎలా

చేస్తారు? అయ్ మీన్ క రచన ఎలా జరుగుతుంది? ఒక కథని మన లో వూహించుకుంటారా? లేక సంఘటనని సుకుని ఎలా వున్నది అలాగే రాస్తారా? అసలెట్లా స్తారది?''

ఈ ప్రశ్న నన్ను తృప్తిపరచి ది. నేను గొంతు సవరించుకుని ఒక చిన్న సైజు న్యాసమే దంచేశాను.

రచనలో ఇతివృత్తం ఎన్ను నే విధానం, సమాజ పరిశీలన, జీవితంలోని వి న్న అనుభూతులను చిత్రించే విధానం, శిల్పం శైలి, ముగింపు, సందేశం...ఇత్యాది అంశా గురించి విపులంగా చెప్పాను.

సుమారు పదిహేను ని షాలు తను ఓపిగ్గా వింది. అంతే తప్ప మధ్యల ఒక్క ప్రశ్న కూడా వేయలేదు. అనవసరంగా ద్ద పెద్ద విషయాలు మాట్లాడి ఆ అమ్మాయి బ ర తొలుస్తున్నానేమో నన్న అనుమానం కలిగి మ ధ్యలోనే ఉపన్యాసానికి తెరదించేశాను. అయినా సా హిత్యంతో పరిచయం వున్నవాళ్లు చర్చించుకోవలసి విషయాలవి. పాపం ఈ చిన్న పిల్లకేమర్థమవుత య్! నా తొందరపాటుకు సిగ్గుపడ్డాను.

సింధు మౌనంగా వుండిపో యింది.

''హలో..బోర్ కొట్టించా కదూ!'' అన్నాను కొంచెం బాధగా.

''లేదు లేదు. నాకే మీరు చె ప్పింది కొంత అర్థమై, కొంత అర్థం కాక..తికమకగా అనిపించింది. మీరు రాసిన కథల్ని ఎప్పుడైనా చద చ్చు. అవన్నీ ప్రింటయ్యాయి కాబట్టి. కానీ ప్రస్త తం మీరు ఏ పత్రికకీ పంపని రచనలు ఏవైనా మీ వ వున్నాయా?'' అడిగింది.

''ఏం?''

''ప్రింటెడ్ మేటర్ అనగానే అదంతా చాలా గొప్ప విషయమనీ, మామూలు వ్య క్తులు అంత గొప్పగా రచించలేరని ఒక ఫీలింగ్ కలుగుతుంది. అదే మ్యానుస్క్రిప్ట్ అయితే ఇంకోరకంగా అనిపిస్తుంది''

ఆశ్చర్యపోయాను ఈ వి షణకి. నిజమే! నా రచన నేను రాసినప్పుడు పర ం చెత్తగా, ఎందుకూ పనికిరానిదిగా అనిపిస్తుంది. కానీ అదే అచ్చులో చూశాక..నేనేనా ఇంత గొ ప్పగా రాసింది? అనే డౌట్ కలుగుతుంది.

''బాగా చెప్పారు. అయితే ప్రస్తుతం నేనొక రచన చేస్తున్నాను. అది పూర్తి కా దు. అది చదువుదామని వుందా మీకు? అన్నాను.''

''అవునండీ! అలా మీరు చెప్పిన విషయాలన్నీ తొందరగా అర్థమవుతాయేమోనని అనుకుంటున్నాను. అయితే మీరు రాస్తు న్న కథ దేనికి సంబంధించినదో తెలుసుకోవచ్చా?''

''అది..కాలేజీ స్టూడెంట్స్ ప్రేమ గురించి ఎలా పొరబడుతున్నారో అనే విష యం గురించి''



''అందులో సందేశం వుంటుందా?''

''తప్పకుండా వుంటుంది. సందేశం లేని కథ ఎప్పుడూ రాయను'' అన్నాను.

''అయితే మీరా కథ పూర్తి చేయగానే నాకు చెప్తారా? చదివి, ఇచ్చేస్తాను'' అడిగింది సింధు.

''తప్పకుండా'' అన్నాను.

ఆమె వాచీ చూసుకుని లేచి నిలుచుంది.

''థాంక్యూ సార్..మీ విలువైన టైమ్‌ని నాకోసం స్పెండ్ చేశారు. వస్తాను మరి'' అంది.

''అలాగే..అప్పుడప్పుడూ రండి.'' అన్నాను తనతో గుమ్మం దాకా వెళ్లి వీడ్కోలు చెబుతూ.

కోలపల్లి ఈశ్వర్

సింధు పరిచయం ెందుకో మనసునిండా హాయిని నింపింది. పదే పదే ఆ రూపం, ఆ నవ్వు గుర్తు చేసుకుంటూ ం ంచం పై వాలి నిద్రలోకి జారుకున్నాను.

సాయంత్రం శ్రీమత బాబు వచ్చేశారు. మళ్లీ ఇల్లంతా సందడి.

స్నానం చేసి ఫ్రెష్‌గా యార్రై అలా టాంక్‌బం డ్‌పై తిరిగి వచ్చాను.

రాత్రి పదిగంటలకి ం ంతా సద్దుమణిగాక తిరిగి ప్యాడ్ అందుకుని కథ ి కొనసాగించాను. కథ పూర్తయ్యేసరికి పన్నె డయ్యింది. మరునాడు కథని సింధుకివ్వాలి అన కుంటూ లైటార్పి నిద్రకు పస్రమించాను.

మర్నాడు ఆఫీసుకు ె ుతూ సింధు ఇంటివైపు చూశాను.

## హిట్ కాంబినేషన్

**'సంతోషం'తో తెలుగు ప్రేక్షకుల అభిమా నాన్ని చేజిక్కించుకు న్న శ్రీయ 'నువ్వే నువ్వే'లో తరుణ్ సరసన నటించింది. మళ్లీ తరుణ్‌కి జంటగా నటించడా కి ఒప్పుకుంది. ఈ చిత్రం హిట్ కావడంతో తరుణ్‌తో నటించడానికి ఎంతో ఉత్సాహం చ ూపిస్తోందీ భామ. జయంత్ పరాన్జీ దర్శకత్వం వ ాస్తున్న ఇంకా పేరుపెట్టని ఈ చిత్రానికి సైన్ చ ేసేసింది శ్రీయ. చిరంజీవి, పవన్‌కళ్యాణ్ వంటి అగ్రహీరోల సరసన నటిం చిన శ్రీయకి అదృష్టం బాగా కలిసొస్తున్నట్టుంది.**

సింధు మేడమెట్లు దిగి చేతిలో బుక్స్‌తో రోడ్డుమీద న ిచి వెళుతోంది. కాలేజీకెళుతోందని గ్రహ ించాను.

స్కూటర్ వేగం తగ్గి ి చిన్నగా ఆమె వెనకాలే పోనిచ్చాను. ఈ ోగా సింధు బస్‌స్టాప్ చేరుకుంది. పక్క కి తిరిగి నన్ను చూస్తూనే ఆశ్చర్యం, ఆ నందం ముంచు కురాగా 'హాయ్' అంది వ్వుతూ.

నామది పులకించిపో ింది. 'హలో' అన్నాను చిరునవ్వుతో.

''ఆఫీసుకా?''

''అవును''

''అది... మీ కథ పూ ుయిందా?''

''అయింది.. ఇదిగో ి ివి చూడండి'' అంటూ తీసి ఆమెకంద ించాను.

''థాంక్యూ సార్.. చ ి సాయంత్రం పంపిస్తాను'' అంది.

''అలాగే..'' అంట ా స్కూటర్ ముందుకు పోనిచ్చాను.

ఆరోజు సాయంత్రం సింధు ఎవరో కుర్రవాడితో ఆ స్క్రిప్టు తిరిగి పంపించింది. తరువాత కలిసినప్పుడు ఆ కథపై అభిప్రాయం చెబుతుందేమో అనుకున్నాను.

రెండో రోజుల తర్వాత దారిలో కనిపించినా ''బిజీగా వున్నానండి'' అంటూ వడివడిగా వెళ్లిపోయింది. మళ్లీ నాలుగు రోజుల తరువాత కిరాణా షాపుకెళ్లినప్పుడు బాల్కనీలో కనిపించింది. కానీ జస్ట్.. అలా నవ్వేసి.. ఏదో పనున్నట్టుగా లోనికెళ్లిపోయింది.

సింధు మంచి ఫ్రెండ్‌గా మారుతుందేమోననుకున్నాను. కానీ ఆశించింది నెరవేరలేదు.

తను దూరాన్నే మెయింటెయిన్ చేస్తోంది.

అయినా నా ఆలోచనకి నాకే నవ్వొచ్చింది.

'నా వయసుకి. ఇలాంటి అమ్మాయిలతో స్నేహం.. అసలు ఎలా కుదురుతుంది?'

ఏదో... ఒక రోజు అలా ఉబుసుపోక ఇంటికొచ్చి మాట్లాడివెళ్లిందేగానీ.. నిజంగా నాతో స్నేహం చేయాలని కాదు. అయినా ఈ వయసులో ఆడపిల్లలు ఇలాగే ప్రవర్తిస్తారు. దేనిమీదా కరెక్ట్ అవగాహన వుండదు. ఏదో క్రేజ్.. ఏదో ఆకర్షణకి లొంగిపోయి కాసేపు ఆ విషయం పట్ల శ్రద్ధ కనబరుస్తారు. ఆ తరువాత దాని గురించి మరచిపోతారు.

అయినా నా ఇంగిత జ్ఞానం ఏమైంది? ఏదో అందంగా వుంది కదా అని ఆ పిల్ల ఆకర్షణలో పడిపోవడమేనా? నా అజ్ఞానానికి నవ్వుకుని, క్రమంగా ఆ విషయం మరచిపోయాను.

దాదాపు మూడు నెలల తర్వాత-

ఒకరోజు లెక్చరర్ ముకుందంగారింటికి ఏదో పని మీద వెళ్లాను. ఆయన లోపల ఏదో పనిలో వున్నారంటే అక్కడ వున్న పత్రికలు తిరగేస్తూ కూర్చున్నాను.

'చైతన్య' అనే పేరుతో ఒక పత్రిక కనిపించింది. అది కాలేజ్ మేగజైన్. ముఖచిత్రం బాగుంది. ముకుందంగారు పనిచేసే కాలేజీ వాళ్లు వెలువరించారా పత్రిక. ముకుందంగారు కూడా అప్పుడప్పుడు కవితలు రాస్తుంటారని తెలుసు.

అందుకే ఆసక్తిగా పేజీలు తిప్పసాగాను. విద్యార్థులు రచించిన కవితలు, కథలు, జోక్స్, వ్యాసాలు వున్నాయందులో.

అలా తిరగేస్తూ ఒకచోట సడెన్‌గా ఆగిపోయాను.

సింధు ఫొటోతో వున్న ఒక ఆర్టికల్ అది. ఆ ఫొటోకింద ఆమె పేరును పెద్ద అక్షరాల్లో వేశారు. అది ఒక కథ.

ఆ కథ పేరు 'విచక్షణ'.

ఒక్క క్షణం.. నరాల్లో జివ్వున కరెంటు పాకినట్టయింది. వెంటనే కథ చదవడం ప్రారంభించాను.

ఒక్క నిముషంలో అర్థమైపోయింది.

అది నేను ఆ ఆదివారం రోజు రాసి, మరునాడు సింధుకి చదవమని ఇచ్చిన కథ!

అయితే పాత్రల పేర్లు, లొకేషన్లు మారిపోయాయి.

ఇంకా అక్కడక్కడా కొన్ని చిన్న చిన్న మార్పులు జరిగాయి.

కాస్సేపు మెదడు మొద్దుబారిపోయినట్లయింది.

ఎంత మోసం! సింధు ఇలా తనని నమ్మించి వంచనకు పాల్పడుతుందా?

చదువుతానని తీసుకుని, చక్కగా కాపీ చేసుకుని.. కొన్ని మార్పులు చేసి తన కాలేజీ మేగజైన్‌కి తన పేరున ఇచ్చింది.

వాహ్! ఎంత గొప్ప తెలివి! రచయితనైన నన్నే బురిడీ కొట్టించిందే! మహా అసాధ్యురాలు.

కానీ ఇలా ఎందుకు చేసింది? తననెందుకు ఫూల్‌ని చేసింది?

నాలో చెప్పలేని అలజడి. అవమానంతో గుండెల్లో మంటలు రేగుతున్నట్లుగా వుంది.

ఆఫ్టరాల్.. ఒక చిన్న పిల్ల ముందు ఇలా వెర్రివెధవనయ్యానా? ఛీ!

తల పట్టుకుని కూర్చున్నాను.

ముకుందంగారు వచ్చి భుజంపై చేయి వేసి-



''ఏమయ్యా తలనొప్పిగా వుందా?'' అని అడిగారు.

ఉలిక్కిపడి ''లేదు సార్..ఊహించని సంఘటన జరిగింది'' అన్నాను.

''ఏం జరిగింది?'' అంటూ ఎదురుగా కూర్చున్నాడాయన.

జరిగినదంతా ఆయనకి చెబుదామనిపించింది. కానీ అంతలోనే..ఇది ఒక అమ్మాయి గౌరవానికి సంబంధించిన విషయం కదా..అనవసరంగా ఆ అమ్మాయికి అపకీర్తి తెచ్చి, అగౌరవపరిస్తే ఆ మన స్తాపంతో ఆమె ఏ చేయరాని అఘాయిత్యమో చేసుకుంటే..తరువాత లేనిపోని ఇబ్బందులు ఎదురవుతాయనీ అనిపించి... ఆలోచనకి స్వస్తి చెప్పాను.

''ఏం లేదండీ మనసు బాగా లేదు'' అన్నాను లేని నవ్వు మొహంపై పులుముకుంటూ.

ఆయన కాసేపు అయోమయంగా నావైపు చూసి ''కాఫీ తాగి ఆలోచించు'' అన్నాడు.

అంతలో ఆయన కొడుకు కాఫీలు తెచ్చి ఇచ్చాడు.

వేడి వేడి కాఫీ తాగాక బుర్ర చల్లబడినట్లయింది.

''సార్..ఈ పత్రికకి ఎడిటర్ ఎవరు?'' అని అడిగాను 'చైతన్య'ను చూపిస్తూ.

''స్టాఫ్‌లో నేను, స్టూడెంట్స్‌లో గాయత్రి'' అన్నాడు.

అది విని నివ్వెరపోయాను.

అంటే ఈ ఇద్దరమ్మాయిలూ కూడబలుక్కుని, నన్ను పిచ్చివాణ్ణి చేశారన్నమాట!

కోపంతో నా మొహం జేవురించింది.

''మీరు స్టూడెంట్స్ ఇచ్చే స్క్రిప్టులు వారి స్వంతమా కాదా అని పరిశీలించరా?'' అని అడిగాను.

అతను నావైపు విచిత్రంగా చూశాడు.

''ఎలా కుదురుతుంది? ఆ మా వ్యక్తుల ప్రవర్తన నిబట్టి కదా నమ్మేది?'' అన్నాడు.

''వాళ్లు కాపీ చేసి తీసుకొస్తే ''

అతను నవ్వాడు. ''తీసుకురానీ చేసేదేముంది? నిజానికి ఒకప్పుడు నేను కూడా నా కాలేజీ రోజుల్లో అలాంటి పనే చేశాను. కానీ ఆ తర్వాత అలా చేసినందుకు సిగ్గుపడ్డాను. ఈరోజుల్లో రచనలు, సాహిత్యం అంటే పిల్లలకి అసలు ఇంట్రెస్టు వుందా? ఏదో ఒక విధంగా కాలేజీ నుండి మేగజైన్ తీయాలని కదా ప్రయత్నం!'' అన్నారాయన.

నాకు ఒళ్లుమండింది. ఇప్పుడు సింధు పేరుతో పడిన కథ నాదే అంటే ఏం చెబుతాడీయన? అనుకున్నాను.

ఏమీ చెప్పలేదు. అంతా అయిపోయింది. చిన్నపిల్ల కదా..క్షమించేయ్ అంటాడు. క్షమించవచ్చా? నోనో.. నేనూరుకోను. నా హృదయం బద్దలైపోతోంది. ఆ అమ్మాయిని దులిపేస్తాను.

అంతే!

ఇంక అక్కడ వుండలేక ఆయన వద్ద సెలవు తీసుకుని బయటపడ్డాను.

మరాసరి సింధు ఇంటి ముందు స్కూటరాపి, స్టాండ్ వేసి మెట్లెక్కి పైకి వెళ్లాను.

సింధు..తన ఫ్రెండ్స్‌తో నవ్వుతూ కబుర్లు చెబుతోంది. గుమ్మంలో నన్ను చూడగానే దెబ్బతిన్న జింకలా బెదిరిపోయింది. గబుక్కున లేచి నావైపు వచ్చింది.

'హలో సార్..'' అంటూ నాకు షేక్‌హ్యాండ్ ఇవ్వబోయింది. నిప్పులు చెరుగుతున్న కళ్లతో ఆమె వైపు చూశాను.

క్షణంలో సింధు మొహంలో ఫీలింగ్స్ మారిపోయాయి. చటుక్కున వెనక్కి తిరిగింది.

''హలో ఫ్రెండ్స్..మీట్ దిస్ గ్రేట్ పర్సనాలిటీ. వీరు ప్రముఖ రచయిత చిట్టిబాబుగారు. ఈ వీధిలోనే వుంటున్నారు. వీరి రచనలు మనం ప్రముఖ పత్రికల్లో చూస్తున్నాం. వీరిని పరిచయం చేసుకోండి'' అంది.

అంతా లేచి నిలబడి ''నమస్తే సార్'' అన్నారు చేతులు జోడించి.

''వీరు నా గురువుగారు. వీరికి నేను నమ్మకమైన శిష్యురాలిని. నాకసలు రచనంటే తెలుసా? అసలు ఎప్పుడైనా పత్రికలు చదివానా? క్లాసు పుస్తకాలే సరిగ్గా చదవడం రాదు.

కానీ నాలో ఒక కోరిక వుండేది. ఎప్పటికైనా నా పేరు అచ్చులో చూసుకోవాలని. అందుకే రచయిత్రిగా ఎదగాలనుకున్నాను.

అయితే నాకు రచనల గురించి ఏమీ తెలీదు. వీరి శిష్యరికం చేశాను. వీరు రచనలో నాకెన్నో మెళకువలు నేర్పారు. మొన్న మన కాలేజీ మేగజైన్‌లో పడిన నా కథ..నిజానికి నా కథ కాదు. ఆ క్రెడిట్ అంతా వీరిదే. వారు ఆ కథని తీర్చిదిద్దారు. నాకు చేయూతనిచ్చి నన్ను ప్రోత్సహిస్తున్న ఈ విశాల హృదయుడైన రచయితకి నేను చేతులెత్తి నమస్కరిస్తున్నాను'' అంది సింధు.

కొయ్యబారిపోయాను.

ఎంత గడసరి ఈ అమ్మాయి! చేసిన తప్పు బయటపడకుండా..ఎంతో తెలివిగా..గండం నుంచి బయటపడింది.

ఇప్పుడు..తను చెప్పేది అబద్ధమనీ, నా కథని అపహరించి తన పేరుమీద వేసుకుందనీ..నేను వాళ్లకి చెబితే..ఎంత అసహ్యంగా వుంటుంది!

వాళ్లు నమ్ముతారు. కానీ తరువాత సింధు మొహం చూడగలనా?

'ఏంటండీ..అంత మందిలో మీరు నా గురువనీ మీ సాయంతో ఆ కథ రాశాననీ చెప్పినా..మీరు అందరి ముందు నా పరువు తీశారే? ఇదేనా మానవత్వం?' అని అడగదూ?

అందుకే ఏమీ చెప్పలేక పళ్ల బిగువున ఆగ్రహాన్ని అణచిపెట్టుకున్నాను.

అక్కణ్ణుంచి వేగంగా మెట్లు దిగి స్కూటర్ తీసి ఇంటికి చేరాను.

నా శ్రీమతి ప్రత్యూష అర్థరాత్రి నన్ను లేపి అడిగింది ''ఏమిటా కలవరింతలు? ఎందుకా గొణుగుడు? ఏం జరిగింది?'' అని.

నేను జరిగిందంతా చెప్పాను.

ప్రత్యూష భారంగా నిట్టూర్చింది.

''చూడండి. రచయిత అంటే ప్రత్యేక వ్యక్తి. మామూలు వ్యక్తులకుండే ఆవేశకావేషాలు, పగలు, ప్రతీకారాలు, సంకుచిత ధోరణీ..రచయితకి వుంటే భాసించదు. మీరు జీవితంలో ఒక కొత్త అనుభవం నేర్చుకున్నారు. అంటే మరింతగా ఎదిగారు. ఆ పిల్ల మీకన్నా చిన్నది. ఏదో క్రేజ్‌తో అలా చేసింది. అలా కాపీకొడుతూ మళ్లీ రచనలు చేయలేదు. చేయదు కూడా.

తను చేసిన తప్పుకి జీవితాంతం సిగ్గుతో కుమిలిపోతూ వుంటుంది.

అదే ఆమెకు శిక్ష. మీరు అనవసరంగా ఎందుకు బాధ పడాలి? ఈ అనుభవాన్ని ఒక కథగా రాసుకోండి.

క్షమాగుణం, ఓర్పు రచయితకి తప్పనిసరిగా వుండాలి'' అంది ప్రత్యూష.

నా మనసుని కమ్మిన మబ్బుతెరలు తొలగిపోయాయి. ప్రత్యూష సింధు కన్నా గొప్ప అందగత్తెకాదు. కానీ ప్రత్యూష వ్యక్తిత్వం ముందు వేల సింధులు కూడా బలాదూర్! ఇప్పుడు ఏ మిస్ యూనివర్స్‌కన్నా కూడా నాకు ప్రత్యూషే అందంగా కనిపిస్తోంది.

♣

